REGD NO. H 18

విడిప్రతి 0-25 పై.

23-2-68 శుక్రవారం

యూరియా

టోకుగాగాని, చిల్లరగాగాని

యివ్వగలము—

* * * *

జి. సుందరరామయ్య,

గోడవున్ అడ్రసు:

శ్రీ నాయుడు దశరథరామిరెడ్డిగారి

రైసుమిల్లు - ఉస్మానాసాహెబ్ పేట,

నెల్లూరు

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు

సంపుటి 40 ★ సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి ★ సంచిక 8

నెల్లూరు

శ్రీ లీలామహల్‌లో

24-2-68 శనివారంనుండి

ఏషియన్ పోల్

సీక్రెట్ సర్వీస్

గొప్ప గూఢచారి కలర్ చిత్రం

(సినిమాస్కోప్)



### మద్రాసు ఎగ్జిబిషన్‌లో నెల్లూరుసంగతులు

మద్రాసులో ఏర్పాటైవున్న అంతర్జాతీయ ఎగ్జిబిషన్ లో కలకత్తా మైకా ఎక్స్‌పోర్టు ప్రమోషన్ కౌన్సిల్‌వారి మైకా ప్రదర్శనశాలలో మద్రాసు గవర్నరు శ్రీ వుజ్జల సింగ్ దంపతులకు మైకా వుపయోగాలను వివరిస్తూ- 'బ్రెడ్‌టోస్టర్లు'కు కూడా మైకా ఏ విధంగా అవసరమో చూపుతున్న గూడూరు గైడ్ టి. జె. పాల్‌రాజ్ (కృష్ణా మైనింగ్ కంపెనీ ఆఫీసు సూపరింటెండెంట్). వెనుక బ్యాగ్రౌండులో కనపడుతున్న వివిధ మైకా శ్యాంపిల్సు గూడూరు మైకా కంపెనీలవారివే.

(వివరాలు 7 వ పేజీలో చదవండి)

## బడ్జెట్ నిరాశ- భవిష్యత్ ఆశ

(మా హైదరాబాదు విలేఖరి)

పత్రికలవాళ్లకి, వ్యాపారస్తులకు, ఇతరులకు ఆర్థిక మంత్రులు ఫిబ్రవరి మాసంలో ఏటేటా ప్రవేశపెట్టే ఆదాయ వ్యయ పట్టికలనై నిరీక్షించడం అలవాటైపోయింది. వీటిలో కొత్తపన్నులో, ఉన్న పన్నుల్లో కోతలో, లేక కొత్త కొత్త ప్రాజెక్టులకు పథకాలకు కేటాయింపులో అశించడం జరుగుతూ వుంటుంది

కాని క్రితం వారం బ్రహ్మానందరెడ్డి గారు రాష్ట్ర శాసన సభలో ప్రవేశపెట్టిన ఆయ వ్యయపు అంచనాలు అందరికి నిరాశను కలిగించక తప్పవు. నిరాశా నిస్పృహాలు ప్రస్తుత దేశ పరిస్థితుల్లోనే అంతర్గతంగా ఉన్నాయి ప్రభుత్వం కూడా ఈ దుస్థితి ఎప్పుడు తొలగిపోతుందా అని నిరీక్షిస్తున్నట్టు కనిపిస్తుంది. అందుకు అనుగుణంగానే 1968-69 సంవత్సరపు బడ్జెటు అంచనాలు వున్నాయి.

ఉదాహరణకి చూడండి: ప్రస్తుత సంవత్సరంలో మొత్తం రూ 12 కోట్లు కేటాయించినప్పటికి నాగార్జున సాగరంపై పని స్తంభించినట్టుగా తోచింది. కొన్ని వందల సంఖ్యలో ఇంజనీర్లు, ఓవర్‌సీయర్లు, వేల సంఖ్యలో కార్మికులు పనులు కోల్పోయారు. అనా వచ్చే సంవత్సరానికి రూ. 8 50 కోట్లు మాత్రమే కేటాయించడం జరిగింది. అంటే ఈ ప్రాజెక్టు రెండవదశ ఇంకా ప్రారంభం కావప్పటికి, దీనిమూలంగా కొత్తగా ఉద్యోగాలు లభ్యంకాకపోయినా,

—కొరవ 7 వ పేజీలో

శ్రీ నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డి ఉవాచ

# రంగుమార్చలేదట- జి. ప. ప్రాకులాటలేదట- అందువల్ల భయంలేదట!!!

రెండు సంవత్సరాలపాటు సస్పెండు అయివుండిన టోడునాయకుల జంట పర్యటనలు మళ్లీ ప్రారంభమయ్యాయి. యువనాయకులనకుండా టోడునాయకులంటున్నారేమిటని మీరడగవచ్చు. కాలం సాగింది. యవ్వనం వుడిగింది. వీరిలో ఫాదర్‌గా వున్నవాడల్లా గ్రాండ్‌ఫాదరై కూర్చున్నాడు. యువకుడంటే ఆయనకు కోపంరావచ్చు; మీరూ ఆక్షేపించవచ్చు. అందువల్ల ఆ ప్రస్తావన మానేస్తాం.

'పల్లవ'ప్రసంగాలు ప్రవహించిన నోటి వెంబడి యిప్పుడేమి మాటలు వెలువడుతాయోననే ఆసక్తి పాఠకులలో సహజంగా వుంటుంది. పాఠకుల అభిరుచిని అరుచిచేయడం భావ్యంకాదు. అందువల్ల మహమ్మదాపురం వుపన్యాస భాగాలను వున్నదివున్నట్లు వుల్లేఖిస్తున్నాము.

19 తేది శ్రీ ఆనం సంజీవరెడ్డిగారికి మహమ్మదాపురంలో సన్మానం జరిగింది. శ్రీయుతులు జి. ప. చంద్రశేఖరరెడ్డి, ఉలవపాడు సుందరరామరెడ్డి, కావలి



మార్పును సహజక్రియగా చేసుకున్న శ్రీ చంద్రశేఖరరెడ్డి

అయ్యపరెడ్డి, వెంకటాచలం దశరథరామరెడ్డి, పొదలకూరు రమణారెడ్డి, రాపూరు ఆదినారాయణరెడ్డి, ఉదయగిరి చెంచు రామయ్య, కనిగిరి శాసనసభ్యుడు వులి వెంకటరెడ్డి; అభిరుగా యిరువురు నాయకులమధ్య అహూతానికి సమైక్య వంతెన కట్టిన ఎమ్. జనార్దనరెడ్డిగారలుకూడా వచ్చారు. ఈ సామూహిక ప్రదర్శనాన్ని రెండేళ్లకుగా మొదటిసారిగా మొన్న యిక్కడే చూడడం తటస్థించింది.


మహమ్మదాపురమంటే దొడ్ల సుబ్బారెడ్డిగారి స్వస్థానం. దొడ్ల సుబ్బారెడ్డి గారంటే బిన్నవర్గాలకు, బిన్నవ్యక్తులకు సంగమస్థానం. ఆపాత్రను వారి వారసుడైన యువకుడు శ్రీ దొడ్ల శేషారెడ్డి నిర్వహించినట్లుంది. మహమ్మదాపురంలో సుబ్బారెడ్డిగారి కీర్తిమందిర మనదగిన హైస్కూలులో సభజరిగింది.

మొదట వెంకటాచలం సమితిరాజా శ్రీ దశరథరామరెడ్డి మాట్లాడారు: సంజీవరెడ్డిగారి పికగ్రీవ ఎన్నికలో చంద్రశేఖరరెడ్డిగారి అవిరళకృషివుండినది ఇదివరకు ఇద్దరూకలసి జిల్లాను ముందుకు తీసుకపోతుండినారు. రెండేళ్లుగా అది కుంటుపడింది. వీరికలయికకు అందరూ సంతోషిస్తున్నారు-అన్నాడు శ్రీ దశరథరామరెడ్డి.

తర్వాత బత్తల సుందరరామరెడ్డిగారు వుపన్యసించారు: రాపూరులో పోటీ వుంటేనే బాగుండేది పోటీచేసి గెల్చివుంటే; ఆ గౌరవం బ్రహ్మానంద రెడ్డికో, విజయభాస్కరరెడ్డికో, చేసివుంటే చెంచురామానాయుడుకో పోకుండా, సంజీవరెడ్డికే దక్కివుండేది; రాపూరు నియోజకవర్గ ప్రజలను కలుసుకునే అవకాశముండేది. నేను ఎప్పుడూ వీరిద్దరి ఐక్యతను నమ్ముకున్నా. ఎప్పుడూ విడిపడడం యిష్టంలేదు. వీరు వేరుపడినందువల్ల పైన గౌరవం లేకుండా పోయింది. ఆ గౌరవాన్ని పునః ప్రతిష్ఠించమని యిరువురినీ కోరుతున్నాను. చంద్రశేఖర రెడ్డిగారి ఒత్తిడివల్ల గతఎన్నికల్లో చెంచురామానాయుడుగారికి చేసి, ఆ ఫలితాన్ని అనుభవిస్తున్నాను.

శ్రీ వులి వెంకటరెడ్డి: సంజీవరెడ్డి-చంద్రశేఖరరెడ్డి గారలు విభేదించి ఏకమైనారంటే మా బోంట్లందరికీ ఒక గుణపాఠం. విభేదాలు విభేదాలుగా శాశ్వతంగా వుండవని నేర్చుకున్నాం. వీరిద్దరూ ఐక్యంగా వుండివుంటే ఎన్నో వునాదిరాళ్లు

—కొరవ 6 వ పేజీలో



ప్రధానంగా విదేశీ యాత్రికులను దృష్టిలో పెట్టుకొని మద్రాసులో నెల్లూరువారు నిర్మించిన 20 లక్షల వెస్టర్న్ స్టయిల్ హోటల్ 'సవేరా'. సువిశాలమైన ఆ హోటల్ యొక్క సంక్షిప్త సమీప చిత్రమే యిది. దిబ్బలగోళంగావున్న బిల్డింగే 'హోటల్ సవేరా' అన్నిరూములు ఎయిర్‌కండిషన్డే, అన్నిటా హంసతూలికాతల్పాలు, కుషన్ కుర్చీలు; రేడియోసంగీత ప్రవంతులు. దీని వెనుకగా కుడివైపున వున్నదే- అందాల 'గోల్డెన్‌వాల్ రెస్టారెంట్'- డ్యాన్సులు, ఖరీదైన విందుభోజనాలు అందులోనే.

# Savera & Golden Bowl



## HOTEL & RESTAURANT

Represent luxury and hospitality at their most magnificent.


An unmistakable luxury Hotel of the Southern India.

- ★ Air conditioned Single, double and deluxe rooms with elegant decor and posh furnishing.
- ★ Continental and Oriental cuisine fit for the most fastidious gourmet
- ★ International style Restaurant with Band and Cabaret
- ★ Spacious Conference and Dining Halls located away from living rooms
- ★ Open-air stage for Shows and Concerts

మద్రాసులోనేకాదు, దక్షిణ భారతావనిలోనే
నెల్లూరువారి ప్రగతిపతాకాన్ని ప్రతిష్ఠింపజేసిన

## హోటల్ సవేరా & గోల్డన్‌బౌల్ రెస్టారెంట్

అలనాటి మయసభాభవనాన్ని మరిపిస్తూ—నవ్య భవ్యరూప శిల్పకళారీతులను, రసమయశోభా కల్పనలను మలచి; సర్వ అధునాతన భోగభాగ్య వసతివిశేషాలన్నిటినీ ప్రోదిచేసి, అంతర్జాతీయస్థాయిలో సంపన్న ఐశ్వర్య యాత్రికులకు యోగ్యమైన భోగ్యమైనరీతులలో నిర్మించిన మజిలీవిశ్రాంతికేంద్రం.



ఇదే, హోటల్ ‘సవేరా’లోని దేవేంద్రభవనంవంటి గోల్డన్‌బౌల్ రెస్టారెంట్ ముఖద్వారం. లోపలకు అడుగుపెట్టిచూడండి—ఆనందం, ఉత్సాహం మీలో రాగాలుతీస్తాయి; బ్యాండు సంగీతం—కాబరెట్ నృత్యాలు అలసిసొలసిన మీ నరాలను జివ్వుమనిపిస్తాయి. స్వప్న సీమాంచలాలప్రక్కన స్వర్గతుల్య వినోదాలలో మీ మనసులు తేలియాడుతాయి.

## HOTEL SAVERA

23-A, Edward Elliots Road, Mylapore, MADRAS-4.
Grams: 'SAVERA' Phone: 82061 (5 Lines).

Partners:

**A. Venkatakrishna Reddy,**
**A. Syamasundara Reddy,**
**M. Ramaraghava Reddy.**

Manager:

S. Seshadri M. H. C. I (LONDON).


Edited, Printed and Published by N. Sree Ramamurthy at The Zamin Ryot Press, 170, Thipparajuvari Street, Nellore. (A.P).